# తోడేలు

## ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

ఆ గదిలోకి వెళ్లటమంటే పులి నోట్లో పడ్డట్టే అని అందరికీ తెలుసు! కాని కర్మంజాలక ఆ ఆఫీసులో పని చేస్తూ వుండా! ఏ అవసరం వచ్చినా ఆయన దగ్గరకు వెళ్లటమూ తప్పదేను!

పైగా ఆయన' ఒక పెద్ద 'మూడ్' మనిషి ఏ వేళప్పుడు ఏమంటాడో ఏం చేస్తాడో ఎవ్వరూ ఊహించలేరు ఎవరో మాట యెందుకు! అసలు ఆయనకే తెలీదు పిచ్చి కోపం మిదపడి కరిచేస్తాడు అవతల వాడు హూనం హూనం అయిపోవాల్సిందే హైటెన్స్‌లో వుంటుంది ఆ ఆఫీసంతా అంతా గడగడలాడుతూ వుంటారు


ఉద్యోగంలోకి యిచ్చే కొత్త వాళ్లను తనతో పాటే తీసుకొచ్చేస్తాడు దాంతో ఉన్న వాళ్లకు గుండెదడ యెక్కువయిపోతుంది ఎవరికి ఉద్వాసన వస్తుందో అని అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని, హడలిపోతూ వుంటారు

ఇదంతా చదువుతుంటే కాస్త అనుమానం రాకపోదు దేశం గొడ్డు పోలేదు కార్మిక చట్టాలున్నాయి కార్మిక సంఘాలున్నాయి కార్మిక శాఖ వుంది ఆయనిష్టం వచ్చినట్టు ఆడే రోజులు కావు యివి కార్మికులు చెప్పినట్టు యజమాని లొంగి వుండాలి అని ఇది నిజమే ఖుమ్మాటికి నియమావళిని పాటించే వాళ్ళను, చట్టాలు బయపెడతాయి క్రమపద్ధతిన నడిచేవాళ్ళను మిగతా వాళ్ళు పీడించుకుతింటారు ఈ యజమాని వీటన్నింటికి అతీతుడు! ఎవడొస్తాడో నా ముందుకు రమ్మనమను వాడంతు చూస్తాను 'ఈ మాటలు చెవుల్లో గింగురుమంటూ వుంటాయి అందుకనే మనకెందుకు యీ రాక్షసుడితో అని అందరూ తప్పించుకు తిరుగుతూ ధన్యులవుతున్నారు

ఇన్ని తెలిసి కూడాకాంతారావు ఆయన గదిలోకి వెళ్లబోతున్నాడంటే ఆయన సాహసాన్ని గురించి మెచ్చుకోవాలో, అతని అవసరాన్ని గురించి జాలి పడాలో తెలీటం లేదు

కాంతారావు, చేతులు కట్టుకుని నిలబడ్డాడు ఆయన ముందర. లోపలికి వెళ్ళంగానే మనవి చేసుకోవాల్సిన ముక్కలన్నీ యిట్టే ఎగిరిపోయినాయి ఆయన కుర్చీలో సూటిగా కూర్చుని కళ్లజోడు అద్దాల్లోంచి, టేబుల్ మిద పెట్టిన కాగితాన్ని ముక్కు దూలం ఎగరేస్తూ మొహం చిట్లిస్తూ చూస్తున్నాడు అసలు ఆయన మూడ్ ఎప్పుడు బాగుంది కనక, యిప్పుడు బాగా లేదనుకోవటానికి ఈ సమాదానం కాంతారావుకు తట్టక కాదు, కాని ధైర్యం రావటంలేదు లోపల్నుంచి మాటలు పెగిలి రావటం లేదు పెద్దగా అయాస పడితే, ఆ నిట్టూర్పు వాయువులు ఆయన దాకా సోకుతాయేమో అని బిగపట్టుకుని అట్టాగే నిలబడ్డాడు ఏ క్షణానైనా, ఆ కాగితాల్లోంచి ఆయన కళ్లు పైకి చూస్తే చప్పున నమస్కారం పెట్టచ్చు ఇంకేమైనా అడగచ్చు అని ఉక్కిరిబిక్కిరయి పోతున్నాడు

కాసేపు తన మనస్సు యింటి వైపు పరుగెత్తుతుంది కాంతారావు, భార్యా, పిల్లలు కనిపిస్తారు వాళ్ల దీనస్థితి తన కళ్లు చెమ్మగిలుస్తాయి ఇంట్లో పైసా లేదు బోజనానికి డబ్బు లేదు మందులకు అంత కంటె లేదు అప్పుల వాళ్ల సంఖ్య పెరిగిపోతోంది తాను కష్టపడి పని చేస్తున్నాడు రెక్కలు ముక్కలు చేసుకుంటున్నాడు తన శ్రమకు తగిన ప్రతిఫలం వస్తుందో లేదో తనకే అర్థం కావటం లేదు ఏమైనా తాను చెయ్యాల్సిన పని తాను సక్రమంగా చేస్తున్నాననే విశ్వాసం అతనికి వుంది




ఇప్పుడు యజమానిని రెండు అడగాలి తనకు అర్జంటుగా ప్రస్తుతం కొంత డబ్బు అప్పు కావాలి దఫాలవారిగా తీరుస్తాడు రెండోదేమి తనకు గుర్తింపు కావాలి ఉద్యోగంలో ప్రమోషన్ రావాలి ఈ రెండు అడిగితీరాలి అది తన దృఢ నిశ్చయం తాను అడగాల్సిన ప్రశ్నల్ని మననం చేసుకోవటం యింకా పూర్తి కానే కాలేదు ఆయన అమాంతం కళ్లజోడు తీసి టేబుల్ మిద పెట్టేశాడు తలెత్తి చూశాడు కాంతారావు అదిరిపడ్డాడు తాను నిలబడ్డ భూమి కదిలిపోతున్నట్లనిపించింది

'మా ఆవిడ, పిల్లలు చావు బతుకుల్లో వున్నారు గొంతులో గౌడ వచ్చింది కాంతారావుకు, మిరు దయ తలుస్తే గాని వాళ్ళు బతక లేరు నే ను ఎట్లా పని చేస్తున్నానో తమకు తెలియంది కాదు, ఏడాది క్రితమే నాకు ప్రమోషన్ రా వాల్సింది మిరు కూడా ఆయన కళ్ళల్లోకి చూస్తూ కాంతారావు ఆగిపోయాడు.

అసలు నిన్ను యీ గదిలోకి ఎవరు రమ్మన్నారు 'టేబుల్ మిద కాలింగ్ బెల్‌ను గట్టిగా చేత్తో బాదేశాడు యాదయ్యా అదిరిపడి తలుపు



తలుచుకుని అమాంతం వచ్చి ఊడి పడ్డాడు గెటౌట్

ఐసే గేటౌట్ యూ ?

కాంతారావు ఊహించుకున్నదంతా యేమీ జరగలేదు. అటు కాలింగ్ బెల్ కొట్టలేదు ఎందుకొచ్చావు అని అడగనూ లేదు

కాంతారావుకు మతిపోయింది

అట్లాగే నిలబడి వున్నాడు ఇంకా యేమి మాట్లాడటం లేదు ధైర్యం పుంజుకుంటున్నాడు ఏదైనా అడిగితే టక్కున సమాధానం చెప్పటానికి

ఆయన గార్కి శివం పూనింది చటుక్కున లేచి నిలబడ్డాడు కాంతారావు కాళ్ళూ చేతులూ వణికిపోయినాయి

'మర్యాదగా చెపుతున్నా ఇక్కడి నుంచి యీ క్షణమే వెళ్ళిపో నే చెప్పిన టెండర్ విషయం ముందు చూడు, ఆ పని పూర్తి చేసిన తర్వాత నువ్వు చెప్పదలుచుకుందేమిటో చెప్పండి ఈలోగా ఒక్క మాట మాట్లాడేవో 'హుంకరించాడు

కాంతారావు కొయ్యబారిపోయాడు

ఆ టెండరు కాగితాలన్నీ కంపేర్ చేసి, ఒక స్టేట్‌మెంట్ తయారు చేయటానికి కనీసం రెండు మూడు గంటలు తేలిగ్గా పడుతుంది ఈలోగా యింట్లో వాళ్ళు ఏమైనా అవచ్చు ఇక్కడ ఆఫీసులో బాధ్యతారహితంగా ఫైళ్ళల్లో మునిగిపోయి వుంటే, అక్కడ వాళ్ల గతి చూసేదెవరు! అయినా నేనిప్పుడు అక్కడకు వెళ్ళినా, నేను చెయ్యకలిగిందేముంది నేను అసమర్థుణ్ని, మీకు మందులు కూడా తీసుకురాలేకపోయాను అని వాళ్లను మరింత నిస్పృహలో ముంచుటమే కదా! నేనిక్కడే కనక వుంటే, కనీసం, నేను వస్తాననే ఆశతో నన్న వాళ్ళు యింకొంచెం సేపు జీవించచ్చు అయినా రోగాలకు మందులు కాని ఆయుర్దాయానికి మందేమిటి! అన్నిటి కంటె ఆశ్చర్యమైంది, ఆయనగారు యివ్వాళ యింత స్వాతికంగా, మాట్లాడటం, మాటల్లో కటువుతనం వుంది కర్కశం వుంది కాని విరుచుకు పడలేదు ఇది కొంత వరకు నయమే

'అట్లాగే సార్ ' అంటూ వెనక్కు తిరిగాడు కాంతారావు

ఆయన విసురంతా, కాలింగ్ బెల్ మీద యిప్పుడు చూపించాడు యాదయ్య అమాంతం నిజంగానే రానే వచ్చాడు అప్పటికే కాంతారావు తన సీటులోకి వచ్చేశాడు

అందరూ వింతగా చూస్తున్నారు కాంతారావు వైపు, ఆయనపుడే తలవంచుకుని టెండర్ కాగితాల్లో మునిగిపోయాడు

మనస్సొక చోట మనిషి ఒక చోట ఉన్నప్పుడు తప్పులు దొర్లటం సహజమే కాంతారావు వాటిని సరిదిద్దటానికే యెక్కువ టైము తీసుకుంటున్నాడు

ఆఫీసులో వాళ్ళు ఒక్కొక్కరే మెల్లి మెల్లిగా జారుకుంటున్నారు ఇంకా మిగిలిందల్లా ఆ హాలులో సరితాదేవి, కాంతారావు, యిద్దరే యిద్దరు ఇక యాదయ్య సరేసరి ఆ రూములోంచి అయ్యగారు వచ్చేదాకా కునికిపాట్లు పడుతూ అట్లా కూర్చోవాల్సిందే కాంతారావుకు పని తెమలటంలేదు బాగా అలసిపోయాడు నీరసం వచ్చేసింది అయితే టెండర్ల పని మాత్రం సాధించాడు అన్నీ సక్రమంగా చేశేసాడు కాళ్లలో సత్తువలేదు లేవటానికి ఎట్లాగోట్లా బలవంతం మీద లేచి యాదయ్య చేత కబురు పంపించాడు కాంతారావుకు పిలుపొచ్చింది కాస్తంత ధైర్యంగా నిలబడి ఫైళ్లను తీసుకుని లోపలికెళ్ళి నిలబడ్డాడు

మీరు చెప్పినట్లు అన్నీ చేశాను ఇహ నేను అడిగినదానికి మీరేమంటారు అన్నట్లు కాంతారావు, ఆ ఫైళ్లను టేబుల్ మీద ఉంచాడు

ఆయన వాటన్నింటిని యిట్టే తిరగేశాడు నిమిషాల మీద ఫైలును యిట్టే మూశేసాడు

ఇప్పుడు చెపుతున్న సమాధానం నువ్వడిగిన ప్రశ్నలకు నా లోన్ - నో ప్రమోషన్ అండర్‌స్టాండ్ గెటవుట్ 'పెద్దగా గర్జించాడు

కాంతారావు రక్తం ఉడికిపోయింది పల్లు పట పటమనిపించాడు

కాంతారావు వైపు కొర చూపు చూస్తూ, విసురున తలుపు తీసి బైటకు వెళ్లిపోయి కార్లో కూర్చోటమేమిటి కారు స్టార్టు అవటమేమిటి రెండూ ఒక్కసారిగా జరిగిపోయినాయి

కాంతారావు బుసలుకొడుతున్నాడు

ఈపాటికి భార్యాపిల్లలు ఏమయిపోయారో ఏమో కాని యీయన్ను మాత్రం యీ రాత్రి హతమార్చటం ఖాయం' నేనేమైపోయినా సరే కాంతారావు తనలో తాను శపథం చేసుకున్నాడు

ఇహ యింటికి వెళ్ళి ప్రయోజనంలేదు. ఈపాటికి అంతా అయిపోయే వుంటుంది నేను యింటికి వెళ్లను వెళ్లలేను బాస్‌ను హతమార్చి నేను ఆత్మహత్య చేసుకుంటాను నా భార్య చావుకు కారణమయిన ఆ కర్కోటకుణ్ణి ఈ లోకం నుంచి పంపిచేశానన్న మాటేనా, ఆమెకు ఆత్మశాంతి కలగకమానదు ఇప్పుడు నేను చెయ్యాల్సింది యిదొకటే కాంతారావు మనస్సంతా తామసంతో నిండిపోయింది

'బాస్' యింటి దగ్గరకు వెళ్లాడన్న మాటేగాని, లోపలికి వెళ్ళిదెట్లా! తన పని నెరవేర్చేదెట్లా! పెద్ద గేటు ముందర బుర్ర మీసాల 'వాచ్‌మన్' యమభటుడిలాగ కనిపిస్తున్నాడు . ఆయన్ను తప్పించుకుని లోపలికి దూరటం అసంభవం ఒక వేళ అలాంటి పని యెట్లాగైనా సాధించినా లోపల యింట్లో ఏ గదిలో వుంటాడని పసిగట్టటాన్కి, పైగా యిలాంటి భవనాల్లో ఓ విశ్వాసపాత్రురాలు తప్పకుండా వుండి వుంటుంది అది బవ్‌మంటే, తన ప్రాణాలు యెగిరిపోయినట్టే ఆయన ప్రాణం తీయటం మాట ఎట్లా వున్నా, ముందర తాను 'హరీ' అంటాడు ఆ మాట తలుచుకుంటేనే కాంతారావు ఒళ్ళు గలతరిస్తోంది ఆ యింటి కాపలా కాస్తున్నట్లు, యింటి చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాడు ఎవరైనా పసికడతారేమో నన్నట్లు బిక్కు బిక్కుమంటూ బిత్తర చూపులు చూస్తూ, మూడు ప్రదక్షిణాలు చేశాడు అయినా 'బాస్' ఆచూకి తెలీటంలేదు.